ప్రజల మాట ప్రగతి బాట

మల్కాజిగిరి నియోజకవర్గం

# బీఆర్ఎస్ గెలుపు తథ్యం ..

**మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి.. డివిజన్లలో ముమ్మరంగా ప్రచారం..ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధిని వివరిస్తూ ముందుకు..**

మల్కాజిగిరి, నవంబర్ 1: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం తథ్యమని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి, అల్వాల్, గౌతంనగర్, నేరేడ్‌మెట్, వెంకటాపురం, మౌలాలి డివిజన్లలోని బస్తీలు, కాలనీల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. అలాగే.. పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన సమావేశాలు, ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజల సమస్యలు పట్టించుకోరని, అందుకే వారిని నమ్మడం లేదని అన్నారు. కొన్ని నెలల కిందట కర్నాటక రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, అందుకే కర్నాటక బార్డర్ నుంచి నారాయణఖేడ్‌కు వచ్చి రైతులు నిరసన తెలపడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారని అన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేశారని, దీంతో ఇబ్బందులు పడుతున్నారని, ఇక ఇబ్బందులు పడకుండా తాను ఎమ్మెల్యేగా గెలువగానే మీ సమస్యలన్నీ పరిష్కరిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిపనులతోపాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుపరుస్తుండటంతో బీజేపీ నుంచి నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, మరికొందరు చేరడానికి సిద్ధంగా ఉన్నారని, వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సునీతారాము యాదవ్, మీనాఉ పేందర్ రెడ్డి, సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్లు జగదీశ్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, జేఏసీ వెంకన్న, ఉపేందర్‌రెడ్డి, రాముయాదవ్, అనిల్‌కిశోర్, శ్రీనివాస్ రెడ్డి, అమీనుద్దీన్, ఖలీల్, కృష్ణ, గౌలికర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి డివిజన్, న్యూ విద్యానగర్‌లో జరిగిన సమావేశంలో ఉత్సాహంగా పటాకులు కాలుస్తున్న మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, నాయకులు



మల్కాజిగిరి డివిజన్, ఆర్కే నగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరేడ్‌మెట్, జేజే నగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పూజలు నిర్వహిస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మమతారాజశేఖర్ రెడ్డి



నేరేడ్‌మెట్ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మీనాఉపేందర్ రెడ్డి , నాయకులు

అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై

## బీఆర్ఎస్‌లో చేరికలు

**మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి**



అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

నేరేడ్‌మెట్/మల్కాజిగిరి, నవంబర్ 1 : అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం వినాయకనగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కార్యకర్తలు, మల్కాజిగిరి డివిజన్ న్యూ విద్యానగర్ కాలనీకి చెందిన బీజేపీ నాయకులు సాయి ఆధ్వర్యంలో నేతలు అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో మంత్రి కేటీఆర్ ఆదేశాలతో అభివృద్ధి కార్యక్రమాలే బీఆర్ఎస్ విజయానికి దోహ దపడుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా ప్రతి గడపకు అందుతున్నాయని చెప్పారు. పార్టీలో చేరిన వారికి ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించబడుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ మురుగేశ్, నాయకులు పరశురాం రెడ్డి, వెంకన్న,నాగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, సాయి, గౌలికర్ రవీందర్, కృష్ణ, గణేశ్ పాల్గొన్నారు.




మల్కాజిగిరి డివిజన్, న్యూ విద్యానగర్ కాలనీలో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

## ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

మల్కాజిగిరి, అల్వాల్, నవంబర్ 1: ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ సతీమణి మమతరాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో వివిధ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మమతరాజశేఖర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించి.. ప్రచారం నిర్వహించారు. అలాగే.. అల్వాల్ డివిజన్‌లో, వెంకటాపురం డివిజన్‌లో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితాకిశోర్, నేతలు అనిల్‌కిశోర్, నాగకుమారి తదితరులు ప్రచారం నిర్వహించారు.



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మర్రి మమతారాజశేఖర్ రెడ్డి



అల్వాల్ డివిజన్‌లోని కార్యాలయంలో పలువురు నేతలకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కార్పొరేటర్ శాంతి

## నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**హాజరుకానున్న మంత్రి హరీశ్‌రావు**

నేరేడ్‌మెట్, నవంబర్ 1 : మల్కాజిగిరిలోని షికారి మల్లయ్య గార్డెన్‌లో గురువారం జరిగే బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి మంత్రి హరీశ్‌రావు హాజరవుతున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ చెప్పారు. బుధవారం గౌతంనగర్‌లో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి టీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మంత్రి హరీశ్‌రావు సభకు గౌతంనగర్ డివిజన్ నుంచి సుమారు 3వేల మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. ఉదయం 11గంటలకు జరిగే కార్యక్రమానికి భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పీవీ సత్యనారాయణ, సిద్ధిరాములు, కృష్ణగౌడ్, నగేశ్‌గౌడ్, వేణు నాయుడు, నర్సింగ్ , అనిత, పంగ కిషన్, తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం డివిజన్‌లో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్, నాయకులు



వెంకటాపురం డివిజన్‌లోని ఏడబ్ల్యూహెచ్ కాలనీలో జరిగిన బీఆర్ఎస్ నేతల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబితాకిశోర్



మల్కాజిగిరి డివిజన్‌లో జరిగిన బీఆర్ఎస్ నాయకుల సమావేశానికి హాజరైన ప్రజలు

## తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర కీలకం..

మల్కాజిగిరి, నవంబర్ 1: తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల ప్రాత కీలకమైనదని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి న్యాయవాదుల బార్ అసోసియేషన్ సభ్యులను అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ముఖ్యమంత్రి కేసీఆర్ న్యాయవాదుల సంక్షేమానికి రూ.100కోట్లు కేటాయించారని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు యాదగిరిరావు, రవికాంత్, సుధీర్‌కుమార్, ఖలీల్‌బాయ్, ఉపాధ్యక్షుడు కిరిటీరెడ్డి, సునీతారాజ్, రవికాంత్, లక్ష్మీనర్సయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి అడ్వకేట్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి